క్లుప్తంగా

లింగాకర్షణ బుట్టల ఏర్పాటుతో మేలు



బుట్టల ప్రయోజనాన్ని వివరిస్తున్న విద్యార్థులు

బెల్లంపల్లిరూరల్: పత్తి సాగులో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయడంతో అనేక లాభాలు చేకూరుతాయని జగిత్యాల జిల్లా పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్నారు. బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామంలోని పత్తి పంట సాగు క్షేత్రాలను సందర్శించారు. పత్తి సాగులో గులాబీ రంగు పురుగు, లద్దె పురుగు ఉధృతిని నివారించడానికి ఎకరానికి ఆరు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సాగులో పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు తిరుపతి, శ్రీధర్, పవన్, మణిదీప్, నవతేజ్, రైతులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాంత్



నియామకపత్రం అందిస్తున్న గోపాల్

బెల్లంపల్లి: మండలంలోని మాల గురిజాల గ్రామానికి చెందిన గోమాస శ్రీకాంత్ నేత కాని స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ తెలిపారు. ఈ మేరకు శనివారం శ్రీకాంత్‌కు నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో కిష్టాపూర్ విద్యార్థులు

మంచిర్యాలఅర్బన్: జిల్లా విద్యాశాఖ, వారధి ఫౌండేషన్ హైదరాబాద్ నిర్వహించిన డిబేట్, వ్యాసరచన పోటీల్లో జిల్లా పరిషత్ పాఠశాల కిష్టాపూర్ విద్యార్థులు ప్రథమ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. డిబేట్‌లో రాథోడ్ యోగేశ్వర్, గెడెం కీర్తన, అరవిందరాణి మొదటి స్థానం పొందగా వ్యాసరచన పోటీల్లో గెడెం సందేశ్, నరేందర్, లల్లీగ్రేస్ మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను శనివారం జిల్లా విద్యాధికారి యాదయ్య అభినందించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు సత్యనారాయణమూర్తి, చౌదరి, పరీక్షల విభాగం అధికారి దామోదర్, ఎస్‌సీ రాజ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు కమలాకర్, ప్రకాశ్‌బావనతేలు పాల్గొన్నారు.

గ్రామాల్లో డీఎల్‌పీవో పర్యటన



మురుగు కాలువలు పరిశీలిస్తున్న ధర్మరాణి

చెన్నూర్‌రూరల్: మండలంలోని బుద్దారం, సంకారం గ్రామాలను శనివారం డీఎల్‌పీవో ధర్మరాణి సందర్శించారు. ప్రతి రోజూ రోడ్లు, మురుగు కాలువలను శుభ్రం చేయించాలని ఆమె పంచాయతీ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, క్లోరినేషన్ నిర్వహణ, ప్లాస్టిక్ ఎక్కడ లేకుండా చూడాలన్నారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేయాలన్నారు. డ్రైడే నిర్వహించాలని పేర్కొన్నారు. ఆమె వెంట ఎంపీవో అజ్మత్ అలీ, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, చంద్రశేఖర్ ఉన్నారు.

దొనబండ ప్రభుత్వ విద్యార్థుల స్టడీ టూర్



పవర్‌ప్లాంట్ సందర్శనలో విద్యార్థులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని దొనబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్టడీ టూర్‌లో భాగంగా శనివారం చెన్నూర్‌లో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. చెన్నూర్‌లోని చేనేత పరిశ్రమ, జైపూర్ పవర్‌ప్లాంట్, పట్టుపురుగుల పెంపకం కేంద్రాలను సందర్శించారు.

జోనల్ స్థాయికి ఎంపిక

భీమిని: కన్నెపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19న జిల్లా స్థాయిలో జరిగిన అండర్–17 ఫుట్‌బాల్ పోటీల్లో పదో తరగతి విద్యార్థులు గద్దం సాగరిక, అనూష, రంజిత్‌లు ఉత్తమ ప్రతిభ కనబర్చి జోనల్ స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కజ్జం రమేష్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వహిద, పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ వర్ధంతి



జిల్లా కేంద్రంలో వైశ్యభవన్ ఎదుట నివాళులర్పిస్తున్న నాయకులు



జన్నారం: నివాళులర్పిస్తున్న నాయకులు

జన్నారం/పాతమంచిర్యాల/లక్సెట్టిపేట/మందమర్రిరూరల్/జైపూర్: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం జీవిత కాలం పోరాడిన తొలితరం ఉద్యమ నేత అని, ఆయన ఉద్యమాలను, పోరాటాలను పలువురు వక్తలు కొనియాడారు. మంచిర్యాల జిల్లాకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బాపూజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి వెంకటయ్య, కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నీలకంఠేశ్వర్‌రావు, జన్నారంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సమితి మంచిర్యాల జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హ్యుందాయ్ న్యూ బోల్డ్ అల్కజార్ కారు ఆవిష్కరణ



కారు ఆవిష్కరిస్తున్న సీఈవో

మందమర్రిరూరల్(రామకృష్ణాపూర్): మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరాగడిలో గల ప్రకాష్ హ్యుందాయ్ షో రూంలో శనివారం హ్యుందాయ్ న్యూ బోల్డ్ అల్కజార్ కారును సీఈవో నల్ల ప్రతిహాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. ఎందరో కస్టమర్ల మన్ననలు పొందిన అల్కజార్ కారును సరికొత్త అత్యాధునిక టెక్నాలజీని పొందుపరుస్తూ, ద బోల్డ్ న్యూ సరికొత్త హ్యుందాయ్ అల్కజార్ అడ్వాన్స్‌డ్ డ్రైవర్, అసిస్టెంట్ సిస్టమ్స్ (ఏడీఏఏఎస్) ఫీచర్స్‌తో కంపెనీ నుంచి వస్తున్న 8వ మోడల్ అన్నారు. 1.5లీటర్ల టర్బో జీడీఐ పెట్రోల్ వేరియంట్ ప్రారంభ ధర రూ.14.99లక్షలు (ఎక్స్ షోరూం డిల్లీ), కాగా డీజిల్ వేరియంట్ ప్రారంభ ధర రూ.15.99లక్షలు (ఎక్స్ షోరూం డిల్లీ) అని తెలిపారు. ఏడు రంగుల్లో లభ్యమవుతుందని తెలిపారు. ఆయన వెంట జిల్లా బ్యాంకుల మేనేజర్లు, ఫైనాన్స్ మేనేజర్లు, షో రూం మేనేజర్ రాజ్ కుమార్, టీమ్ లీడర్ రాజు, సిబ్బంది ఉన్నారు.

కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

బెల్లంపల్లి: ప్రకృతికి, మానవాళికి విషతుల్యంగా మారుతున్న కోనో కార్పస్ చెట్లను తొలగించే చర్యలు తీసుకోవాలని యూఎఫ్ ఆర్‌టీఐ బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ కె.నరేష్, కో కన్వీనర్ బి.సాగర్ వర్మ డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. బజారు ఏరియా ప్రాంతంలో డివైడర్లపై నాటిన చెట్లను నరికించి, వాటి స్థానంలో ఆక్సిజన్‌ను అందించే మొక్కలు నాటాలని కోరారు.

ఘనంగా పీఎస్సార్ జన్మదిన వేడుకలు



32వ వార్డులో రక్తదానం



పాతమంచిర్యాలలో తూముల నరేశ్ ఆధ్వర్యంలో...

మంచిర్యాలటౌన్/లక్సెట్టిపేట/దండేపల్లి: మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే అభిమానులు రక్తదాన శిబిరాలతో పాటు, పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మంచిర్యాలలోని 32వ వార్డులో చిట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో కాలనీవాసులు, పీఎస్సార్ అభిమానులు 51మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ మహేందర్, రాళ్లబండి విజయ్ కుమార్, అశోక్, శ్రీనివాస్, రమేశ్, కిషన్, సత్యనారాయణ పాల్గొన్నారు. పాతమంచిర్యాలలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, తూముల వెంకటేశ్ ఆధ్వర్యంలో 50మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎడ్ల కిషన్, పాతమంచిర్యాల ప్రజలు పాల్గొన్నారు. లక్సెట్టిపేట ఐబీ ఆవరణలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎండీ ఆరీఫ్, చింత అశోక్, పింగిళి రమేష్, నాగభూషణం, తిరుపతి పాల్గొన్నారు. దండేపల్లి మండలంలోని తాళ్లపేటకు చెందిన గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

గైర్హాజర్ విద్యార్థులపై శ్రద్ధ వహించాలి



విద్యార్థుల పుస్తకాలు పరిశీలిస్తున్న డీఈవో

మందమర్రిరూరల్(రామకృష్ణాపూర్): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ గైర్హాజరయ్యే విద్యార్థులపై ఉపాధ్యాయులు శ్రద్ధ కలిగి ఉండాలని, వారి పేరెంట్స్‌తో మాట్లాడి రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా అవగాహన కల్పించాలని డీఈవో యాదయ్య అధ్యాపకులకు సూచించారు. రామకృష్ణాపూర్‌లోని పలు ప్రభుత్వ పాఠశాలను శనివారం సందర్శించి విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. ఆయన వెంట ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ చౌదరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన



జాతీయ రహదారిపై బైఠాయించిన నాయకులు

మందమర్రిరూరల్(రామకృష్ణాపూర్): కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీపై బీజేపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రామకృష్ణాపూర్‌లోని ఎంఎస్ఆర్ గార్డెన్ వద్ద శనివారం జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. బీజేపీ నేతల దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

మంచిర్యాలటౌన్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వీవీడీసీ కాలేజీలో శనివారం బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, పట్టి వెంకటకృష్ణ, ఎనగందుల కృష్ణమూర్తి, బొలిశెట్టి అశ్విన్, బింగి ప్రవీణ్, బొప్పు కిషన్, సత్రం రమేశ్, అమిరిశెట్టి రాజు, పల్లి రాకేశ్, కుర్రె చక్రి, రెడ్డిమల్ల అశోక్, గాదె శ్రీనివాస్, కొండ నరేశ్, తుమ్మ శ్రీపాల్, ప్రదీప్ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న నాయకులు

ఆలయ భూకబ్జాపై జాయింట్ సర్వే



భూ సర్వే చేస్తున్న అధికారులు

బెల్లంపల్లి: బెల్లంపల్లి రైల్వేస్టేషన్ ముందున్న సంజీవని ఆంజనేయస్వామి దేవాలయానికి చెందిన భూకబ్జా వ్యవహారంపై శనివారం రెవెన్యూ, దేవాదాయ శాఖల సర్వే అధికారులు జాయింట్ సర్వే చేశారు. ఈ మేరకు భూ కబ్జాపై స్థానికులు, పట్టేదారుల నుంచి వివరాలు సేకరించారు. భూ దస్త్రాలను పరిశీలించారు. పాత కాలం నాటి మ్యాప్‌ల ఆధారంగా క్షుణ్ణంగా భూమి కొలతలు చేపట్టారు. కొలతలు పూర్తయ్యాక భూ రికార్డులు, సర్వేలో తేలిన అంశాల ఆధారంగా ఓ నిర్ణయానికి వస్తామని అధికారులు ప్రకటించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఆదిలాబాద్ సహాయ కమిషనర్ నవీన్‌కుమార్, ల్యాండ్ రెవెన్యూ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, తహసీల్దార్ సునీత, ఆదిలాబాద్ డివిజన్ పరిశీలకుడు రవి కిషన్, ఈవోలు రమేష్, వేణుగోపాల్‌గుప్తా, రవి, బాపురెడ్డి, సిబ్బంది , అర్చకులు పాల్గొన్నారు.

రాసిందొకటి.. ఇచ్చింది మరొకటి..

- జ్వరానికి బదులుగా షుగర్ ట్యాబ్లెట్ ఇచ్చిన పీహెచ్‌సీ సిబ్బంది



జ్వరానికి బదులుగా ఇచ్చిన షుగర్ ట్యాబ్లెట్లు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ఓ వైద్యురాలు రాసిచ్చిన మందులకు బదులుగా వేరే మందు ఇచ్చిన ఘటన హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో చోటు చేసుకుంది. నంనూర్ గ్రామానికి చెందిన తిరుపతి అనే పేషెంట్ జ్వరం, జలుబుతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చాడు. పీహెచ్‌సీ వైద్యాధికారిని లహరీ పేషెంట్‌ను పరీక్షించి మందులు రాసిచ్చింది. ఆ రాసిచ్చిన చీటీని తీసుకెళ్లి ఫార్మసీలో ఇవ్వగా అక్కడ ఉన్న సిబ్బంది జ్వరానికి ఇవ్వాల్సిన మందులకు బదులుగా, షుగర్ కు వేసుకునే మందులను ఇచ్చాడు. మరికొన్ని మందుల కోసం మరో మెడికల్ షాప్‌కు వెళ్లగా ఆ మందులు చూసి షుగర్ ట్యాబ్లెట్ నీకెందుకిచ్చారని ప్రశ్నించగా, ఏమీ చేయలేక జ్వరం ట్యాబ్లెట్లు కూడా అక్కడే తీసుకుని వెళ్లిపోయాడు. ఆ బాధితుడు 'సాక్షి'కి సమాచారం ఇవ్వగా వైద్యురాలు లహరీని సంప్రదించింది. వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చినట్లు, అయితే రోజూ ఉండాల్సిన ఫార్మసిస్ట్ శుక్రవారం బదిలీపై వెళ్లిందని.. రెగ్యూలర్ ఫార్మసిస్ట్ లేకపోవడంతో సిబ్బంది మందులు ఇచ్చి ఉంటారని తెలిపింది. విచారించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని తెలియజేయడం కొసమెరుపు.

లాభాల వాటా మా ఘనతే

- ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు
- టపాసులు కాల్చి సంబురాలు



టపాసులు కాలుస్తున్న నాయకులు

శ్రీరాంపూర్: సింగరేణి కార్మికులకు కంపెనీ లాభాల్లో 33శాతం వాటా ఇప్పించడం తమ యూనియన్ ఘనతే అని ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు తెలిపారు. నస్పూర్‌కాలనీలోని ఆ యూనియన్ కార్యాలయం వద్ద శనివారం లాభాల వాటా ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి పీఎస్ఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆ యూనియన్ జాతీయ సమితి సభ్యులు సీహెచ్ భీంరావు, కేంద్ర డెప్యూటీ ప్రధాన కార్యదర్శి గరిగే స్వామి, ఉపాధ్యక్షులు కలవేన శ్యాం, నాయకులు రవీందర్‌రెడ్డి, తిరుపతి రాజు, శ్రీనివాస్, భీం రవి, చందుమోహన్, రౌతు సత్యనారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

'పోరాటాల ఫలితంగానే లాభాల్లో వాటా'

బెల్లంపల్లి: విప్లవ కార్మిక సంఘాలు, కాంట్రాక్టు కార్మికుల పోరాటాల ఫలితంగానే సింగరేణి యాజమాన్యం కంపెనీ లాభాల్లో నుంచి తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులకు వాటాను ప్రకటించిందని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. బెల్లంపల్లి సివిక్ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెగ్యులర్ కార్మికులతో సమానంగా బొగ్గు గనుల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సింగరేణికి వచ్చిన లాభాల్లో నుంచి వాటా చెల్లించాలని కొన్నేళ్ల నుంచి పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'ప్రభుత్వం లాభాలు ప్రకటించడం అభినందనీయం'

కాసిపేట: సింగరేణి కార్మికులకు 33శాతం లాభాల వాటాను ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ అన్నారు. మందమర్రి ఏరియా కాసిపేట గనిపై శనివారం ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో మాట్లాడారు. సంస్థ సాధించిన లాభాలలో సంస్థ పురోభివృద్ధికి కొత్త గనులు, ఓసీ, ఇతర ప్రాజెక్టులు కార్మికుల వినియోగానికి కేటాయించిన సొమ్ము తొలగించి లాభాల నుంచి 33శాతాన్ని ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు.

సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలి



సంతకాల సేకరణలో సీపీఐ(ఎం) నాయకులు

శ్రీరాంపూర్: తెలంగాణలోని కొత్త బొగ్గుగనులను సింగరేణికే కేటాయించాలని సీపీఐ(ఎం) నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం శ్రీరాంపూర్‌లోని ఎస్ఆర్పీ 1 గని, నస్పూర్ కాలనీలోని సివిల్ కార్యాలయం వద్ద కార్మికుల సంతకాల సేకరణ చేపట్టారు. త్వరలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి, సీపీఎం(ఎం)నాయకులు మిడివల్లి రాజకుమార్, సీఐటీయూ నాయకులు గంగాధరచారి, పాయిరాల రాములు, అభినవ్ పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): శ్రీరాంపూర్ ఏరియా ఇందారం–1ఏ గనిలో పని చేస్తున్న ఎలవేన శ్రీనివాస్, మందమర్రి కేకే–5 గనిలో పనిచేస్తున్న మోకినపల్లి లక్ష్మణ్ అనే సింగరేణి కార్మికుల మరణాలను యాక్సిడెంట్ రిపోర్టులుగా పరిగణించి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు పార్టీ) సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ శనివారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. రిటన్ ఏరియాలలో పని కార్మికులకు సరిపడా వెంటిలేషన్ లేకపోవడం, ఊపిరాడక అస్వస్థతకు గురికావడం వంటి కారణాలతో చనిపోతున్నా అధికారులు వివిధ కారణాలను సాకుగా చూపుతూ మృతుల కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. గనుల్లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారంతో పాటు బెనిఫిట్‌లు అందజేసి ఒకరికి ఉద్యోగం కల్పించి, ఘటనలకు బాధ్యులైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

బొగ్గుబాయి వార్తలు

కాంట్రాక్ట్ కార్మికుల సంబురాలు

శ్రీరాంపూర్: కంపెనీ లాభాల నుంచి రూ.5వేల బోనస్‌ను కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించడంపై సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శనివారం ఓసీపీ సీహెచ్‌పీ వద్ద మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ రీజియ న్ అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, డివిజన్ అధ్యక్షుడు రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్ జట్టుకు అభినందన

శ్రీరాంపూర్: కంపెనీ స్థాయి వాలీబాల్ పోటీల్లో విన్నర్‌గా నిలిచిన శ్రీరాంపూర్ ఏరియా వాలీబాల్ జట్టును జీఎం కార్యాలయం వద్ద శనివారం ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్ క్రీడాకారులను అభినందించి సన్మానం చేశారు. కోలిండియా పోటీల్లో కూడా ప్రతిభ కనబర్చాలన్నారు.

విజయవంతం చేయండి

మందమర్రిరూరల్: సింగరేణిలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ జేస్తూ ఈ నెల 30న తలపెట్టిన 'చలో' హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని శనివారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ) అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.

చెత్త తొలగింపు

మందమర్రిరూరల్: స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో 4.0లో భాగంగా శనివారం ఏరియా జీఎం ఆఫీస్ ఆవరణలో ఏరియా జీఎం దేవేందర్ అధికారులు, సిబ్బందితో కలిసి చెత్తను తొలగించారు. గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద చెత్త, పిచ్చి మొక్కలు, స్క్రాబ్ నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎస్వోటు జీఎం రాజేశ్వరరెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, పర్యావరణ అధికారి ప్రభాకర్, ఐఈడీ రాజన్న, అధికారులు, సిబ్బంది, యూనియన్‌ల ప్రతినిధులు ఉన్నారు.

నియామకపత్రాల అందజేత

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని జీఎం ఆఫీస్ ఆవరణలో 12మందికి కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను ఏరియా జీఎం దేవేందర్ అందించారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం రాజేశ్వరరెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, యూనియన్‌ల ప్రతినిధులు ఉన్నారు.

నర్సయ్యకు నివాళి

శ్రీరాంపూర్: అమరజీవి కామ్రేడ్ పీ.నర్సయ్య కార్మికుల గుండెల్లో చిరస్మరణీయుడని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. నర్సయ్య 30వ వర్ధంతిని శనివారం శ్రీరాంపూర్‌లోని ఆయన స్మారక స్థూపం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

25న వాహనాల వేలం

బెల్లంపల్లి: ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 25న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ జె.ఇంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 25ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను జప్తు చేసినట్లు తెలిపారు.

మొబైల్స్ అప్పగింత

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రానికి చెందిన పలువురు యువకులు పోగొట్టుకున్న ఫోన్లను వారికి అప్పగించినట్లు సీఐ బన్సిలాల్ తెలిపారు. రెండు నెలల క్రితం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సీఈఐఆర్ పోలీస్ ప్రత్యేక యాప్ ద్వారా 10ఫోన్లను గుర్తించినట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొని సంబంధిత బాధితులకు శనివారం అప్పగించినట్లు తెలిపారు.

'ప్రమాదాల నివారణే కాటమయ్య సురక్ష పథకం'

చెన్నూర్: కల్లు గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాదాల నివారణే కాటమయ్య సురక్షణ పథకమని స్థానిక ఎక్సైజ్ సీఐ హరి అన్నారు. తాటిచెట్లు ఎక్కడంపై చెన్నూర్ గోదావరి రోడ్డులో గల తాటివనంలో ఎక్సైజ్, బీసీ వెల్ఫేర్‌ల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గీత కార్మికులకు రక్షణ కిట్లు అందజేశారు.

చర్యలు తీసుకోవాలి

నస్పూర్: పట్టణ పరిధిలోని 10వ వార్డులోని సీసీ రోడ్డును ధ్వంసం చేసిన మున్సిపల్ కమిషనర్ సతీష్, సిబ్బందిపై మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని 21వ వార్డు కౌన్సిలర్ బేర సత్యనారాయణ కూతురు బేర మౌనికవర్మ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్‌దీపక్‌కు శనివారం ఫిర్యాదు చేశారు.

సంక్షిప్త వార్తలు

క్లోరినేషన్ పనుల పరిశీలన

భీమారం: మండల కేంద్రంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ల్లో చేపట్టిన క్లోరినేషన్ పనులను శనివారం ఎంపీడీవో సత్యనారాయణగౌడ్ పరిశీలించారు. ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

జన్నారంలో 'హైడ్రా' ప్రవేశ పెట్టాలి

జన్నారం: మండలంలో ప్రభుత్వ భూములు, చెరువుల్లో అక్రమ నిర్మాణాలను తొలగించాలంటే జన్నారంలో హైడ్రాను ప్రవేశపెట్టాలని శనివారం మండల చెరువుల, ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ కమ్మల విజయధర్మా డిమాండ్ చేశారు. చెరువుల సమీపంలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. అధికారులు గుర్తించి వాటిని కూల్చివేయాలన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

భీమిని: కన్నెపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ–4 సెంటర్‌లో శనివారం పోషణ మాసం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిరా అవగాహన కల్పించారు. జెండర్ స్పెషలిస్ట్ విజయ, మౌనిక సైబర్ క్రైమ్ నేరాల గురించి అవగాహన కల్పించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ

మంచిర్యాలఅర్బన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత–పరిశుభ్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

రక్తదానంపై అవగాహన

మంచిర్యాలఅర్బన్: స్థానిక ఐటీఐలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రక్తదానంపై విద్యార్థులకు వక్తలు అవగాహన కల్పించారు. రక్తదానానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు.

'తాగి వాహనాలు నడిపితే సీజ్ తప్పదు'

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని ఎస్సై గోపతి సురేశ్ స్పష్టం చేశారు. హాజీపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 36మందికి శనివారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ ఇచ్చారు.